స్థితిగతులను విచారించేది.. మరో ప్రతిపాదన ఉండనిది

గ్రూప్-డి ప్రత్యేకం

పాలిటీ

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం

▸ ప్రకరణ 87 ప్రకారం రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రత్యేకంగా ప్రసంగిస్తారు. ప్రతి సంవత్సరం పార్లమెంటు మొదటి సమావేశం రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభం అవుతుంది. ఈ ప్రసంగం పాఠాన్ని క్యాబినెట్ తయారు చేసి ఆమోదిస్తుంది.

▸ ఈ ప్రసంగంలో ప్రభుత్వ విధానాలు, పథకాలను సూచనప్రాయంగా తెలియజేస్తారు. ఈ ప్రసంగం తర్వాత ఉభయ సభలు రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలి.

▸ రాజ్యసభ తీర్మానం తిరస్కరించినా లేదా సవరణలను ప్రతిపాదించినా ప్రభుత్వంపై ప్రభావం ఉండదు. కానీ లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించకపోయినా లేదా సవరించినా ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది.

స్వల్ప వ్యవధి చర్చ

▸ ప్రజా సంబంధమైన ముఖ్య అంశాల మీద సభ్యులు స్వల్ప వ్యవధి చర్చ లేవనెత్తవచ్చు. ఇందులో ఓటింగు ఉండదు. సభా కార్యక్రమాల చివర స్పీకర్ దీన్ని అనుమతిస్తాడు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్

▸ ఇది ఒక అసాధారణ పద్ధతి. దీన్ని అనుమతిస్తే జరుగుతున్న సభా కార్యక్రమాలను పక్కనపెట్టి ఈ అంశం చర్చకు వస్తుంది. సభా కార్యక్రమాలు నియమ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అని పరిశీలించడానికి దీన్ని ఉపయోగిస్తారు. ఇది సభ్యులు లేవనెత్తే ఒక ఆక్షేపణ. సభాధ్యక్షుల అనుమతితోనే మాట్లాడాలి. ఈ విషయంలో సభాధ్యక్షులదే తుది నిర్ణయం. దీనిపై ఓటింగ్ ఉండదు.

ఇంకా పేర్కొనబడని తీర్మానం

▸ సభాధ్యక్షులతో అనుమతించిన తీర్మాన ప్రవేశానికి ఒక నిర్ధారిత సమయం కేటాయించకపోతే, వాటిని ఇంకా పేర్కొనబడని తీర్మానం అంటారు.

రూల్ 377 కింద ప్రస్తావన లేదా ప్రత్యేక ప్రస్తావన

▸ ఏవైనా అంశాలను మిగతా ప్రక్రియల ద్వారా సభలో ప్రస్తావించడానికి వీలుకానప్పుడు అలాంటి అంశాలను రూల్ 377 కింద సభ దృష్టికి తీసుకురావచ్చు.

▸ రాజ్యసభలో ఈ విధానాన్ని 'స్పెషల్ మెన్షన్' అంటారు. దీని కోసం సెక్రటరీ జనరల్‌ను లిఖితపూర్వకంగా అభ్యర్థించాలి.

లేమ్ డక్ సెషన్

▸ లేమ్ డక్ అంటే అర్థం ఓడిపోయినవారు. లోక్‌సభకు ఎన్నికలు జరిగిన తర్వాత రద్దయిన లోక్‌సభకు సభ్యులుగా ఉండి ప్రస్తుత లోక్‌సభకు ఎన్నిక కాని సభ్యులు, కొత్తగా ఎన్నికైన సభ్యులు కలిసి చివర ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. దీన్నే లేమ్ డక్ సెషన్ అంటారు. ఇది భారతదేశంలో అమల్లో లేదు. అమెరికాలో అమల్లో ఉంది.

కాంపోజిట్ ఫ్లోర్ టెస్టింగ్

▸ ఏ రాజకీయ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రానప్పుడు లేదా అధికారంలో ఉన్న పార్టీ మెజారిటీ కోల్పోయినప్పుడు అనేక రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ముందుకొస్తాయి. అలాంటి సమయాల్లో రాష్ట్రపతి కానీ, గవర్నర్ గానీ ఆయా పార్టీల బలాబలాలను నిరూపించుకునేందుకు సభలో ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

ఫిలి బస్టరింగ్

* శాసనసభ కార్యక్రమాలు జరగకుండా అలాగే ఒక బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు సభ్యులు ఉద్దేశపూర్వకంగా దీర్ఘకాలిక ఉపన్యాసం ఇతరత్రా చర్యల ద్వారా నిర్ణీత గడువు ముగిసేటట్లు ఇబ్బందులు సృష్టిస్తుంటారు. దీన్నే ఫిలిబస్టరింగ్ అంటారు.

గెర్రి మాండరింగ్

▸ ఒక అభ్యర్థి తన విజయావకాశాలను మెరుగుపరచుకొనే విధంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చే పద్ధతిని గెర్రిమాండరింగ్ అంటారు.

గ్యాలప్ పోల్

▸ అమెరికాకు చెందిన హెన్రీ గ్యాలప్ అనే ఎన్నికల విశ్లేషకుడు ఈ పద్ధతిని ప్రవేశపెట్టడం వల్ల దీన్ని గ్యాలప్ పోల్ అంటారు. ఇది ఎన్నికల కంటే ముందు జరిపే ఒక సర్వే లాంటిది. ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేసే అంశాలను, రాబోయే ఎన్నికల ఫలితాలను గ్యాలప్ పోల్ ద్వారా అంచనా వేయవచ్చు.

ఎగ్జిట్ పోల్

▸ ఎన్నికల్లో ఓటింగ్ జరిగే సమయంలో ఓటు వేసిన వారి అభిప్రాయాన్ని తెలుసుకునే పద్ధతిని ఎగ్జిట్ పోల్ అంటారు. తద్వారా ఎన్నికల ఫలితాలను అంచనా వేయవచ్చు.

ఈల్డింగ్ ది ఫ్లోర్

▸ ఒక సభ్యుడు ప్రసంగిస్తున్నప్పుడు ఆ సభ్యుడిని నిరోధించి మరొక సభ్యునికి మాట్లాడే అవకాశాన్ని ఇవ్వడాన్ని 'ఈల్డింగ్ ది ఫ్లోర్' అంటారు.

రూల్ 184 కింద చర్చ

▸ ప్రజా ప్రయోజనం నిండి ఉన్న అంశాలను చర్చించిన తర్వాత వాటిని ఓటింగ్ ద్వారా ఆమోదిస్తారు.

రూల్ 193

▸ ప్రజా ప్రాముఖ్యత గల సమకాలీన అంశాలను చర్చించడానికి ఈ రూల్ కింద నోటీసు ఇవ్వొచ్చు.

రూల్ 194 కింద చర్చ

▸ ప్రజా సంబంధ అంశాలను ఓటింగ్ లేకుండా చర్చించడం.

ఫ్లోర్ క్రాసింగ్

▸ ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అధికార పక్షంలోకి మారడాన్ని ఫ్లోర్ క్రాసింగ్ అంటారు.

కార్పెట్ క్రాసింగ్

▸ అధికార పక్షానికి చెందిన సభ్యులు ప్రతిపక్ష పార్టీలోకి ఫిరాయించడాన్ని కార్పెట్ క్రాసింగ్ అంటారు.

తీర్మానాలు

▸ సభ దృష్టికి ఒక విషయాన్ని ప్రతిపాదించడానికి ఎన్నుకునే ప్రక్రియనే ప్రతిపాదన అంటారు. సభ అభిప్రాయాన్ని కోరడం దీని ముఖ్య ఉద్దేశం. దేశంలో మూడు రకాలైన ప్రతిపాదనలు ఉన్నాయి.

నిర్దిష్ట తీర్మానం

▸ ఇది నిర్దిష్టమైన స్వచ్ఛంద ప్రతిపాదన. సభ నిర్ణయం తీసుకోవడానికి అనుకూలంగా దీన్ని ప్రతిపాదిస్తారు. ఇందులో మరో ప్రతిపాదన ఉండదు.

ఉదా: వాయిదా తీర్మానం, అవిశ్వాస తీర్మానం.

ప్రత్యామ్నాయ తీర్మానం

▸ మార్పు చెందిన విధానాలకు, పరిస్థితులకు సంబంధించి అసలు ప్రతిపాదనకు ప్రత్యామ్నాయంగా చేసే ప్రతిపాదన.

సహాయ తీర్మానం

▸ ఇదివరకు ప్రవేశపెట్టిన ప్రతిపాదన స్థితిగతులను విచారించడానికి దీన్ని ఉపయోగిస్తారు. అసలు ప్రతిపాదన మీద, సహాయ ప్రతిపాదన మీద కూడా చర్చ సాగుతుంది. కానీ ఓటింగ్ సహాయక ప్రతిపాదన మీదనే జరుగుతుంది. దీన్ని మూడు ఉప ప్రతిపాదనలుగా విభజించవచ్చు.

1. అనుషంగిక ప్రతిపాదన

▸ రకరకాల సభా వ్యవహారాల కొనసాగింపునకు దీన్ని ఉపయోగిస్తారు. ఉదా: బిల్లును నిర్ధారిత కమిటీ లేదా సంయుక్త కమిటీ పరిశీలనకు పంపడం.

2. అధిక్రమణ తీర్మానం

▸ ఏదైనా ఒక విషయాన్ని అక్కడితో వదిలివేయడానికి దీన్ని ఉపయోగిస్తారు. ఆ విషయంపై చర్చ జరుగుతున్నప్పుడు దీన్ని ప్రతిపాదిస్తారు.

3. సవరణ

▸ ఒరిజినల్ ప్రతిపాదనలను మార్పు చేయడం లేదా అందులో ఒక అంశాన్ని ప్రతిక్షేపన చేయడం.

స్పాయిల్ సిస్టం

▸ ప్రభుత్వం మారినప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను కూడా మార్చుకునే పద్ధతి. అమెరికాలో ఈ పద్ధతి పాక్షికంగా అమల్లో ఉంది. నూతన అధ్యక్షుడు తన అధికార నివాసమైన వైట్‌హౌస్‌లో పని చేసే ఉద్యోగులను తన విచక్షణ మేరకు నియమించుకోవచ్చు. గత ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగులను తొలగిస్తారు.

ప్రతిపాదనలు

▸ ప్రజాసంబంధ వ్యవహారాలపైకి సభ దృష్టిని మళ్లించడానికి ఉన్న అనేక విధానాల్లో ఇది ఒక విధానం. నిజానికి ఇది నిర్ధారిత ప్రతిపాదన. కానీ తీర్మానం ఒక అభిప్రాయ రూపంలో, సూచన రూపంలో ఉంటుంది. వీటిని వ్యక్తిగత ప్రతిపాదనలు, ప్రభుత్వ ప్రతిపాదనలు, చట్టపర ప్రతిపాదనలుగా వర్గీకరించవచ్చు.

వ్యక్తిగత/ప్రైవేట్ ప్రతిపాదనలు: దీన్ని ప్రైవేట్ మెంబర్ ప్రతిపాదిస్తారు.

ప్రభుత్వ ప్రతిపాదనలు: దీన్ని మంత్రులు ప్రవేశపెడతారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు చర్చిస్తారు.

చట్టపర ప్రతిపాదన: దీన్ని మంత్రులు కాని, ప్రైవేట్ సభ్యులుగానీ ప్రతిపాదించవచ్చు. రాజ్యాంగం, పార్లమెంట్ చట్టం ప్రకారం వీటిని పరిశీలిస్తారు.

ప్రతిపాదన, తీర్మానానికి మధ్య తేడా

▸ అన్నీ ప్రతిపాదనలు నిర్దిష్ట తీర్మానాలే. అంటే ప్రతి ప్రతిపాదన ఒకరకమైన తీర్మానం. అలాగే అన్నీ తీర్మానాలు నిర్దిష్ట ప్రతిపాదనలు కాకపోవచ్చు. తీర్మానాలన్నింటిని ఓటింగ్‌కు పెట్టాల్సిన అవసరం లేదు. అయితే ప్రతి ప్రతిపాదనను ఓటింగ్‌కు పెట్టాల్సి ఉంటుంది.

ట్రెజరీ బెంచెస్

▸ ఈ భావన ఇంగ్లండ్ దిగువ సభ హౌస్ ఆఫ్ కామర్స్‌లో అమల్లో ఉంది. సభలో స్పీకర్‌కు కుడి పక్కన మొదటి, రెండో వరుస బెంచీలను అధికార పార్టీకి చెందిన ప్రధానమంత్రి, మంత్రి మండలికి కేటాయిస్తారు. భారతదేశంలో కూడా ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కొందరు మంత్రులు సాధారణ సభ్యులకు కేటాయించిన స్థానంలో నుంచి కూడా సమాధానాలు ఇస్తారు.

వెల్ ఆఫ్ ది హౌస్

▸ సభలో సభాధ్యక్షుల స్థానం కింది భాగంలో సభకు సంబంధించిన అధికారులు, వారి కార్యకలాపాల నిర్వహణకు కొంత భాగాన్ని కేటాయిస్తారు. ఈ సమీప భాగాన్ని (నోడల్ పాయింట్) పార్లమెంటు పరిభాషలో 'వెల్ ఆఫ్ ది హౌస్' అంటారు. సభ్యులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించొద్దు. కొన్ని సందర్భాల్లో సభ్యులు ఈ ప్రాంతంలోకి దూసుకొచ్చే ప్రయత్నం చేస్తుంటారు. ఇది పార్లమెంటరీ మర్యాదకు విరుద్ధం.

రూలింగ్

▸ సభలో తలెత్తే వివాదాలపై నిబంధనల అన్వయంపై సభాధ్యక్షులు ఇచ్చే తీర్పును రూలింగ్ అంటారు. వీరు ఇచ్చిన రూలింగ్ అంతిమం. సభ్యులు దీన్ని ప్రశ్నించరాదు.

హంగ్ పార్లమెంట్

▸ లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాని పరిస్థితిని హంగ్ పార్లమెంటు అంటారు. ఇంతవరకు ఏడు హంగ్ పార్లమెంట్‌లు ఏర్పడ్డాయి.

పదో సంకీర్ణ ప్రభుత్వం (2009)

▸ కాంగ్రెస్ నేతృత్వంలో 11 పార్టీల యు.పి.ఎ. కూటమి మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ఆపద్ధర్మ ప్రభుత్వం

▸ అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజీనామా చేసినప్పుడు పరిపాలనా బాధ్యతలను కొనసాగించడానికి అదే ప్రభుత్వాన్ని ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే వరకు అధికారంలో కొనసాగమని రాష్ట్రపతి లేదా గవర్నర్ కోరతారు. అయితే రాజ్యాంగంలో అలాంటి ఏర్పాటు ఏమీలేదు. ఈ సమయంలో ఆ ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకోవద్దు.

ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు

▸ పార్లమెంటులో వివిధ అంశాలపై చక్కగా మాట్లాడినవారు ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారం నియోజకవర్గ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు పార్లమెంటేరియన్‌గా గొప్ప వ్యక్తిత్వాన్ని కలిగినవారికి ఈ అవార్డును అందజేస్తారు.

▸ 1993 సంవత్సరం నుంచి ఏటా ఒక పార్లమెంటు సభ్యుడికి ఈ పురస్కారాన్ని ఇండియన్ పార్లమెంటరీ గ్రూప్ ఏర్పాటు చేసింది. ఈ పురస్కారాల కమిటీకి స్పీకర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

▸ మొదటి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు 1993లో ఇంద్రజిత్‌గుప్తాకు ఇచ్చారు.

సభ్యుల ఆటోమెటిక్ సస్పెన్షన్

▸ రూల్ 374(ఎ) పార్లమెంటరీ నియమాల ప్రకారం ఒక సభ్యుడు సభా కార్యక్రమాలకు నిరవధికంగా ఆటంకం కలిగించడం, పదే పదే సభాధ్యక్షుల ముందుకు దూసుకొస్తే స్పీకర్ ఆ సభ్యుని పేరును ప్రస్తావిస్తే సంబంధిత సభ్యుడు ఆటోమెటిక్‌గా సభ నుంచి సస్పెండ్ అయినట్లుగా భావిస్తారు. ఐదు రోజులకు గానీ లేదా సభా కార్యక్రమాలు జరిగే చివరి రోజు వరకు గాని ఈ సస్పెన్షన్ వర్తిస్తుంది.

ముగింపు తీర్మానం

▸ సభలో జరుగుతున్న చర్చని ఇక ముగించాలని ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ముగింపు తీర్మానం అని అంటారు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదిస్తే చర్చ అంతటితో ఆగిపోతుంది. ఈ విషయాన్ని ఓటింగ్‌లో పెడతారు. ముగింపు తీర్మానం నాలుగు రకాలు. అవి:

సాధారణ ముగింపు : 'విషయాన్ని పూర్తిగా చర్చిస్తే ఓటింగ్‌లో పెడతారు' అని ఎవరైనా ఒక సభ్యుడు తీర్మానాన్ని ప్రతిపాదిస్తాడు.

విభాగపరమైన ముగింపు

▸ చర్చ మొదలయ్యే ముందు బిల్లును వివిధ క్లాజులుగా చేస్తారు. ప్రతి భాగాన్ని చర్చించడం. చివరికి అన్నింటినీ కలిపి ఓటింగ్‌లో పెడతారు.

కంగారు ముగింపు

▸ ఈ విధానంలో ముఖ్యమైన క్లాజులని చర్చిస్తారు. తర్వాత ఓటింగ్‌లో పెడతారు. మధ్యలో ప్రాముఖ్యం లేని క్లాజులని వదిలేస్తారు. తద్వారా తీర్మానాన్ని ఆమోదిస్తారు.

గిలటిన్ ముగింపు : బిల్లులో చర్చించిన విషయంతో పాటు చర్చించని క్లాజులని కూడా చేర్చి దాన్ని ఆమోదిస్తారు. సాధారణంగా బిల్లుకు కావాల్సిన చర్చా సమయం ముగించినప్పుడు ఈ విధంగా చేస్తారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

కెనరా బ్యాంక్‌లో...

కెనరా బ్యాంక్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 60
- **పోస్టులు:** అప్లికేషన్స్ డెవలపర్స్, అనలిస్ట్, క్లౌడ్ అడ్మినిస్ట్రేటర్, డేటా ఇంజినీర్, డేటా సైంటిస్ట్, ఆఫీసర్, సొల్యూషన్ ఆర్కిటెక్ట్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ తదితరాలు
- **విభాగాలు:** ఐటీ, క్లౌడ్ సెక్యూరిటీ, డేటా, ఐటీ సెక్యూరిటీ, నెట్‌వర్క్ సెక్యూరిటీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 24
- **వెబ్‌సైట్:** https://canarabank.com

ఎన్‌జీఆర్‌ఐలో...

హైదరాబాద్ ఉప్పల్‌లోని సీఎస్ఐఆర్-నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** https://www.ngri.res.in

దక్షిణ మధ్య రైల్వేలో...

సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వేలో స్పోర్ట్స్ కోటాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 61
- **పోస్టులు:** లెవల్ 1,3/2
- **అర్హతలు:** వేర్వేరు పోస్టులకు పదోతరగతి, ఐటీఐ, ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు అప్రెంటిస్ సర్టిఫికెట్, క్రీడాంశాల్లో సర్టిఫికెట్స్ కలిగి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 3
- **వెబ్‌సైట్:** https://scr.indianrailways. gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఫిజిక్స్, జనరల్ సైన్స్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కర్త, కర్మ, క్రియలను కలిగి సంపూర్ణ అర్థాన్నిచ్చేది?

టెట్, గ్రూప్-డి ప్రత్యేకం

తెలుగు



1. 'అడవికి రారాజు సింహం' వాక్యంలో సింహానికి సంబంధించి సరైనది గుర్తించండి.
   1) జాతి నామవాచకం
   2) సంజ్ఞా నామవాచకం
   3) సముదాయ నామవాచకం
   4) గుణ నామవాచకం
2. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
   1) కాకినాడ, గంగానది, రాముడు – నామవాచకాలు
   2) అందంగా, పొడవుగా, తెల్లగా – విశేషణాలు
   3) వచ్చెను, రాసెను, చూసెను – క్రియలు
   4) అయ్యో, అబ్బా, ఓ – వ్యర్థాలు
3. తిన్నాడు, వచ్చాడు – అనేవి?
   1) భూతకాల సమాపక క్రియలు
   2) భూతకాల అసమాపక క్రియలు
   3) వర్తమాన కాల సమాపక క్రియలు
   4) తద్ధర్మార్థక క్రియలు
4. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
   1) భూతకాల అసమాపక క్రియ – కార్థకం
   2) వర్తమానకాల అసమాపక క్రియలు – శత్రర్థకం
   3) భవిష్యత్‌కాల అసమాపక క్రియ – చేదర్థకం
   4) తింటే, పోతే, చూస్తే – శత్రర్థక క్రియలు
5. కింది వాటిలో షరతును తెలిపే అసమాపక క్రియ?
   1) క్త్వార్థం 2) శత్రర్థకం
   3) చేదర్థకం 4) అప్యర్థకం
6. కింది వాటిలో సరికానిది?
   1) క్త్వార్థకం – ఇ 2) శత్రర్థకం – ఊ
   3) చేతర్థకం – ఏ 4) అప్యర్థకం – అక
7. శత్రర్థక క్రియకు సంబంధించింది?
   1) విని 2) వినక
   3) చూస్తూ 4) చూస్తే
8. 'పక్షులు ఎగురును' ఏ కాలానికి సంబంధించిన క్రియ?
   1) చేదరక క్రియ 2) క్త్వార్థక క్రియ
   3) తద్ధర్మ క్రియ 4) శత్రర్థక క్రియ
9. కింది వాటిలో సరైనది?
   1) మాట్లడే వాని గురించి తెలిపేది – ప్రథమ పురుష
   2) ఎక్కడో ఉన్న వారిని తెలిపేది – మధ్యమ పురుష
   3) నీవు, మీరు – ప్రథమ పురుష
   4) నేను, మేము – ఉత్తమ పురుష
10. మీరు చాలా అందమైన వారు అనేది ఏ పరుషము?
    1) ఉత్తమ 2) ప్రథమ
    3) మధ్యమ 4) తృతీయ
11. కింది వాటిలో మధ్యమ పురుష బహువచనం గుర్తించండి?
    1) మీరు 2) మేము
    3) వారు 4) పైవన్నీ
12. కింది వాటిలో సరైనది గుర్తించండి.
    1) నేను, మేము – ఉత్తమ పురుష
    2) నీవు, మీరు – మధ్యమ పురుష
    3) అతడు, ఆమె, వారు – ప్రథమ పురుష
    4) పైవన్నీ సరైనవే
13. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
    1) మహద్వాచకం – పుంలింగం
    2) మహతీవాచకం – స్త్రీ లింగం
    3) క్లిబము – నపుంసక లింగం
    4) తిర్యక్కులు – సీత, గౌరి, లక్ష్మీ
14. 'వీరుడు' అనేది ఏ లింగానికి చెందినది?
    1) స్త్రీలింగం 2) పుంలింగం
    3) నపుంసకలింగం 4) పైవన్నీ
15. కింది వాటిలో మహతీవాచకానికి చెందినది?
    1) గుణవంతుడు 2) ధనవంతుడు
    3) గుణవంతురాలు 4) దయామయుడు
16. చుట్టం, బిడ్డ – అనే పదాలు?
    1) క్లిబం 2) తిర్యక్కులు
    3) మహతీవాచకం
    4) మహన్మహత్యర్థకం
17. అచ్చనగాయలు, ఓమనగ్టులు ఏ వచనాలు?
    1) నిత్యైక వచనాలు
    2) నిత్య బహువచనాలు
    3) ఏకవచనం
    4) బహువచనం
18. నిత్య ఏక వచనాలకు చెందినవి గుర్తించండి?
    1) బియ్యం 2) కందులు
    3) వరి 4) రాగి
19. తెలుపు, నలుపు, ఎరుపు – అనేవి?
    1) ఏకవచనాలు 2) బహువచనాలు
    3) నిత్య ఏకవచనాలు
    4) నిత్య బహువచనాలు
20. సస్యవాచక శబ్దాలకు సంబంధించి సరికానిది?
    1) చింతపండు 2) ఇంగువ
    2) ఆముదం 4) ఇనుము
21. పురుషార్థ బోధక శబ్దమైన నపుంసక లింగాన్ని గుర్తించండి.
    1) రాముడు 2) కృష్ణుడు
    3) వృక్షం 4) పర్వతం
22. కింది వాటిలో సరైనది గుర్తించండి.
    1) కర్త ధర్మాన్ని తెలిపే కాలం – తద్ధర్మార్థక కాలం
    2) నిత్య సత్యాలను తెలిపే కాలం – తద్ధర్మార్థక కాలం
    3) సహజసిద్ధమైన పనులను తెలిపేకాలం – తద్ధర్మార్థక కాలం
    4) పైవన్నీ సరైనవే
23. రేపు నేను కాలేజ్‌కు వెళ్లగలను – ఈ వాక్యాన్ని ఏ కాలానికి చెందినదో గుర్తించండి.
    1) వర్తమాన కాలం 2) భవిష్యత్ కాలం
    3) భూతకాలం 4) తద్ధర్మకాలం
24. నేను కష్టపడి చదువుతాను – ఈ వాక్యంలో ఉన్న పురుషం?
    1) ప్రథమ 2) ఉత్తమ
    3) అధమ 4) మధ్యమ
25. తాను రచించినా వేరెవ్వరో రచించినట్లు చెప్పడం?
    1) ఉత్తమ పురుష 2) ప్రథమ పురుష
    3) ద్వితీయ పురుష
    4) మధ్యమ పురుష
26. నీవు బాగా రాయగలవు – అనేది ఏ పురుషలో ఉంది?
    1) ప్రథమ 2) తృతీయ
    3) మధ్యమ 4) ఉత్తమ
27. కర్త, కర్మ, క్రియలను కలిగి సంపూర్ణ అర్థానిచ్చేది?
    1) పదం 2) వాక్యం
    3) అవ్యయం 4) ఏదీకాదు
28. ఉష పాఠం చదివింది – ఇది ఏ వాక్యం?
    1) సామాన్య వాక్యం
    2) సంయుక్త వాక్యం
    3) సంక్లిష్ట వాక్యం 4) చేదర్థక వాక్యం
29. సమప్రాధాన్యం కలిగిన రెండు లేదా అంత కంటే ఎక్కువ సామాన్య వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాస్తే?
    1) సామాన్య వాక్యం
    2) సంయుక్త వాక్యం
    3) విధ్యర్థక వాక్యం
    4) అప్యర్థక వాక్యం
30. కింది వాటిలో సరైనది గుర్తించండి.
    1) అన్ని కాలాల్లో ఒకే ధర్మాన్ని చూపించేది – తద్ధర్మార్థక వాక్యం
    2) రెండు కంటే ఎక్కువ అసమాపక క్రియలు చివరిలో సమాపక క్రియ కలిగింది – సంక్లిష్ట వాక్యం
    3) సమాపక క్రియతో పూర్తి అయ్యే వాక్యం – సామాన్య వాక్యం
    4) పైవన్నీ సరైనవే
31. కింది వాటిలో సరైన సమాధానం గుర్తించండి.
    1) సూర్యుడు తూర్పున ఉదయించి – తద్ధర్మార్థక వాక్యం
    2) హరి అన్నం తిని, బడికి వెళ్లాడు – సంక్లిష్ట వాక్యం
    3) రైలువచ్చింది కానీ చుట్టాలు రాలేదు – సంయుక్త వాక్యం
    4) పైవన్నీ సరైనవే
32. దిటవు – అనే పదానికి పర్యాయ పదాలు గుర్తించండి.
    1) మాను, వృక్షం 2) గోయి, లోతు
    3) శక్తి, ధైర్యం 4) సేన, సైన్యం
33. దుగ్ధము – అనే పదానికి పర్యాయ పదాలు గుర్తించండి.
    1) దుకూలం, అంబరం
    2) పాలు, క్షీరం
    3) గర్వం, పొగరు
    4) ఇడుము, ఆపద
34. 'అతడు బ్రాహ్మణుడు' ఈ వాక్యంలోని విశేషణం?
    1) జాతి ప్రయుక్త విశేషణం
    2) క్రియా ప్రయుక్త విశేషణం
    3) ద్రవ్య ప్రయుక్త విశేషణం
    4) గుణ ప్రయుక్త విశేషణం
35. అబ్బబ్బ.. ఈ జనంతో పడలేకపోతున్నాను – అనే వాక్యంలో 'అబ్బబ్బ' అనేది?
    1) కర్త 2) క్రియ
    3) అవ్యయం 4) విశేషణం
36. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
    1) సమార్థ్యార్థక వాక్యం బలం, శక్తితో చేసే పనిని తెలుపుతుంది
    2) హేత్వర్థక వాక్యం – కార్యాకరణ సంబంధం తెలుపుతుంది
    3) ఆత్మార్థక వాక్యం – తన గురించి తాను చెప్పుకొనేది
    4) ప్రార్థనార్థక వాక్యం – విధిని తెలుపుతుంది
37. బాగా చదివితే, మంచి మార్కులు వస్తాయి – ఇది ఏ వాక్యం?
    1) చేదార్థక వాక్యం
    2) క్త్వార్థక వాక్యం
    3) విధ్యర్థక వాక్యం
    4) అప్యర్థక వాక్యం
38. రవి టీవీ చూస్తూ చదువుతున్నాడు – ఇది ఏ రకమైన వాక్యం?
    1) అప్యర్థక వాక్యం
    2) చేదర్థక వాక్యం
    3) సామాన్య వాక్యం
    4) శత్రర్థక వాక్యం
39. కింది వాటిలో సరైనది గుర్తించండి.
    1) జటాయువు నేలకూలెను – అకర్మక వాక్యం
    2) భీముడు శత్రువులను చంపెను – సకర్మక వాక్యం
    3) రవి ఆటలు ఆడక, అలసిపోలేదు – అప్యర్థక వాక్యం
    4) పైవన్నీ సరైనవే
40. వాక్యాల్లో క్రియకు ముందు 'ఎవరిని, దేన్ని, వేటిని' అని ప్రశ్నిస్తే వచ్చే సమాధానం?
    1) కర్త 2) కర్మ
    3) అవ్యయం 4) విశేషణం
41. కింది వాటిలో సరైనది గుర్తించండి.
    1) పద్యలక్షణాలను తెలిపే శాస్త్రం – ఛందస్సు
    2) గణాలకు ఆధారం – గురులఘువులు
    3) మాత్ర అంటే చిటికె వేసినంత కాలం
    4) పైవన్నీ సరైనవే
42. కింది వాటిలో ఏకాక్షర గణాలను గుర్తించండి.
    ఎ. ల – గణం బి. గ – గణం
    సి. జ – గణం డి. భ – గణం
    1) ఎ, సి 2) ఎ, డి
    3) ఎ, బి 4) బి, డి
43. కింది వాటిలో రెండక్షర గణాలను గుర్తించండి.
    1) 'లల' ము 2) 'గగ' ము
    3) 'లగ' ము 4) పైవన్నీ సరైనవే
44. మూడక్షర గణాలకు సంబంధించి సరికానిది?
    1) 'భ' గణం 2) 'వ' గణం
    3) 'ర' గణం 4) 'న' గణం
45. అంత్య గురువు కలిగిన గణాన్ని గుర్తించండి.
    1) 'జ' గణం 2) 'త' గణం
    3) 'భ' గణం 4) 'స' గణం
46. గురువు స్థానం ఆధారంగా కూర్చినవి?
    1) భ, జ, స 2) భ, జ, ర
    3) య, ర, త 4) య, ర, స
47. ఉత్పలమాల వృత్తంలో రెండో గణం గుర్తించండి.
    1) 'జ' గణం 2) 'ర' గణం
    3) 'న' గణం 4) 'వ' గణం
48. అమృతం అనే పదంలో వచ్చే గురులఘువుల క్రమం?
    1) IIU 2) UIU
    3) UUI 4) III
49. ఒక పదానికి వేర్వేరు అర్థాలు ఉంటే వాటిని ఏమంటారు?
    1) పర్యాయపదాలు 2) నానార్థాలు
    3) ప్రకృతి-వికృతులు 4) అర్థాలు
50. కింది వాటిలో నానార్థాలకు సంబంధించి సరికానిది?
    1) ఆడు – నర్తించు, పలుకు
    2) కన్ను – నేత్రం, బండిచక్రం
    3) కాలం – దక్షత, తపస్సు
    4) మిత్రుడు – స్నేహితుడు, సూర్యుడు
51. కింది నానార్థాలకు సంబంధించి సరైనది?
    1) మతి – బుద్ధి, తలపు, ఇచ్ఛ
    2) కను – చూచు, ప్రసవించు, తెలియు
    3) సకల – సర్వము, కలతో కూడినది
    4) పైవన్నీ సరైనవే
52. ప్రకృతి వికృతులకు సంబంధించి సరికాని జంటను గుర్తించండి.
    1) ముఖం – మొగము
    2) పట్టణం – పత్తనము
    3) పుస్తకం – పుతకం
    4) కవిత – కైత
53. ప్రకృతులు అని వేటిని అంటారు?
    1) సంస్కృతం, ప్రాకృతం నుంచి తెలుగులోకి చేరినవి
    2) సంస్కృతం, కన్నడం నుంచి తెలుగులోకి చేరినవి
    3) సంస్కృతం, మలయాళం నుంచి తెలుగులోకి చేరినవి
    4) సంస్కృతం, ఉర్దూ నుంచి తెలుగులోకి చేరినవి
54. ప్రకృతులను ఇలా కూడా పిలుస్తారు?
    1) తత్సమాలు 2) తద్భవాలు
    3) దేశ్యాలు 4) అన్యదేశ్యాలు

సమాధానాలు

1.1	2.4	3.1	4.4	5.3
6.1	7.3	8.3	9.4	10.3
11.1	12.4	13.4	14.2	15.3
16.4	17.2	18.2	19.3	20.4
21.4	22.4	23.2	24.2	25.2
26.3	27.2	28.1	29.2	30.4
31.4	32.3	33.2	34.1	35.3
36.4	37.1	38.4	39.4	40.2
41.4	42.3	43.4	44.2	45.4
46.1	47.2	48.1	49.2	50.3
51.4	52.3	53.1	54.1	

రైటర్ – వేణుగోపాల్
ఏకేఆర్ స్టడీసర్కిల్